


గజలక్ష్మి అలంకరణలో జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి


అన్నపూర్ణాదేవి ఆలయంలో అమీర్‌పేట సోనాబాయి (ధనలక్ష్మి) అమ్మవారు


ఎర్రగడ్డలోని విజయలక్ష్మి ఆలయంలో అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు


సనత్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో దుర్గాదేవి


అమీర్‌పేట హనుమాన్ ఆలయంలో వైష్ణవిదేవీగా అలంకృతురాలైన శ్రీ రాజరాజేశ్వరీదేవి


అన్నపూర్ణాదేవీగా దర్శనమిచ్చిన శ్రీనగర్‌కాలనీ భ్రమరాంభ మల్లిఖార్జున అమ్మవారు


అమీర్‌పేట కనకదుర్గ ఆలయంలో శ్రీ గాయత్రిదేవీగా అలంకృతురాలైన అమ్మవారు

జననీ శివకామిని.. జయ శుభకారిణి


బోరబండ బస్టాపులో ఏర్పాటు చేసిన అమ్మవారి మండప స్వాగత ద్వారం


శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

దేవీ శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి గజ లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమీర్‌పేట సోనాబాయి అమ్మవారిని, ఎల్లారెడ్డిగూడ విజయదుర్గ అమ్మవార్లను అన్నపూర్ణాదేవీగా అలంకరణ చేసి పూజాధికాలు నిర్వహించారు. బోరబండలో ఏర్పాటు చేసిన అమ్మవారి స్వాగత మండపాలు ఆకట్టుకుంటున్నాయి. *బంజారాహిల్స్/బోరబండ/బేగంపేట/అమీర్‌పేట/వెంగళరావునగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి)*


ఎస్ఎస్‌బీ నగర్‌లో జై మాతా యూత్ అసోసియేషన్ టీమ్ ఏవై ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండప స్వాగత ద్వారం


ఫిలింనగర్‌లో జరిగిన అన్నదానంలో పాల్గొన్న 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు


ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ గణపతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నవదుర్గ మండపంలో పూజలు చేసిన చైర్మన్ సింగరి రాజ్ కుమార్, ప్రతినిధులు


వెంగళరావునగర్ కాలనీలో పూజలు నిర్వహించిన కార్పొరేటర్ దేదీప్య, నిర్వాహకుడు అర్జున్


ఖైరతాబాద్ డబుల్ బెడ్ రూమ్‌ల సముదాయంలో..


హెచ్‌డీఎఫ్‌సీ బ్రాంచిని ప్రారంభిస్తున్న మినిస్ట్రీ ఆఫ్ మైన్స్ తెలంగాణ ప్రభుత్వ ఓఎస్‌డీ సుశీల్ కుమార్

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

- ఓఎస్‌డీ సుశీల్ కుమార్

హైటెక్ సిటీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బ్యాంక్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని మినిస్ట్రీ ఆఫ్ మైన్స్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఓఎస్‌డీ బి.ఆర్.వి.సుశీల్ కుమార్ అన్నారు. మాదాపూర్ గుట్టల బేగంపేట్ సైట్ సొసైటీలో ఏర్పాటు చేసిన కాకతీయ హిల్స్ హెచ్‌డీఎఫ్‌సీ బ్రాంచిని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గుంటూరు సిమ్స్ గ్రూప్ సంస్థల ఎండీ బి.భరత్ రెడ్డి, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ కంచర్ల మధుసూదన్‌రెడ్డి, కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.లక్ష్మణ్‌రావు, హెచ్‌డీఎఫ్‌సీ క్లస్టర్ హెడ్ అనన్య సిమ్లాయ్, బ్రాంచి మేనేజర్ రీసు రవితేజ పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్

ఛాతి వ్యాధుల ఆస్పత్రిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఎర్రగడ్డ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ ప్రభుత్వ ఛాతి ఆస్పత్రికి దివిస్ లాబొరేటరీస్ ప్రతినిధులు బుధవారం రూ.51లక్షల విలువ చేసే 3 ఆర్వో ప్లాంట్లు, 5 ఫిల్టర్లను అందజేశారు. వాటర్ ప్లాంట్ ను ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.శ్రావణ్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా వాటర్‌ప్లాంట్లను అందజేశామని దివిస్ ప్రతినిధులు జి.నగేష్, శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓలు డాక్టర్ సీమ, డాక్టర్ తబసుం, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


బషీర్‌బాగ్ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కార్యాలయంలో బుధవారం సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సైబర్ క్రైం సిబ్బంది

- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి


ఎస్పీఆర్ హిల్స్ క్రీడా ప్రాంగణంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి వివేక్ వెంకటస్వామి


ఎస్పీఆర్ హిల్స్ క్రీడా ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బతుకమ్మ వేడుకలకు వస్తున్న మంత్రి వెంకటస్వామి సతీమణి సరోజ


బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మా


టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, సీఎండీ ముషారఫ్ ఫారూఖీ, డైరెక్టర్లు, సీజీఎంలు సుధామాధురి, శోభారాణి, మహిళా ఉద్యోగులు

బోరబండ/బంజారాహిల్స్/బేగంపేట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎస్పీఆర్ హిల్స్ క్రీడా ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు సందడిగా జరిగాయి. రహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి మహిళలు హాజరై బతుకమ్మ ఆడారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి, సరోజ దంపతులు, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈనెల 27న బీజేపీ ఖైరతాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ మేరకు సాగర్ సొసైటీ క్యాంపు కార్యాలయంలో వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు.


మధురానగర్‌లోని విజ్ఞానజ్యోతి పబ్లిక్ స్కూల్లో ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు


జెక్ కాలనీలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో దేవాదాయ శాఖ మాజీ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ తదితరులు


దసర, బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన జెక్ కాలనీ మహిళలతో వైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు


ఎన్‌బీటీనగర్ బస్తీలో ప్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో సంస్థ ఫౌండర్ శైలా తాళ్లూరి, ఐర్లాండ్‌కు చెందిన సైంటిస్ట్ రుక్మిణి, ప్యూర్ సంస్థ సలహాదారు పార్వతి


వెంగళరావునగర్‌లో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎనికలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఫొటో: స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి


యూసుఫ్‌గూడలోని సర్కిల్-19 కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా, తదితర అంశాలపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించి, పలు అంశాలపై వారితో చర్చిస్తున్న డీఎంసీ రజనీకాంత్‌రెడ్డి

- వెంగళరావునగర్, ఆంధ్రజ్యోతి

'ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం'

వెంగళరావునగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య అన్నారు. బుధవారం కళ్యాణ్‌నగర్ వెంచర్-1లో రూ.13 లక్షలు, వికాస్ పురి కాలనీలో రూ.23 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్యామ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు పవన్ ముదిరాజ్, పూజారి బాలు, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

దిల్‌సుఖ్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు దిల్‌సుఖ్‌నగర్ మెట్రోస్టేషన్ వద్ద బుధవారం ఆందోళన చేశారు. తెలంగాణ బీఈడీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నిరుద్యోగుల జేఏసీ నాయకుడు భూక్య కుమార్ ఆధ్వర్యంలో నిరుద్యోగులు పెద్దఎత్తున ర్యాలీ తీశారు. అనంతరం పది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న అశోక్‌కు మద్దతు తెలిపారు. జీవో నెం. 108ను రద్దు చేయాలని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సందర్శించిన అంజన్ కుమార్ యాదవ్, బాబాఫసియుద్దీన్

బోరబండ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్ కుమార్ యాదవ్ సూచించారు. ఏకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనుల పండుగ పేరుతో బోరబండ డివిజన్ బోరబండ బస్టాపు, భారత్ నగర్, మధురానగర్, బాబా సైలానీనగర్, స్వరాజ్ నగర్‌లలో బుధవారం ఏర్పాటు చేసిన నేత్ర పరీక్ష శిబిరాలను కార్పొరేటర్ ఎం.డి.బాబాఫసియుద్దీన్‌తో కలిసి ఆయన సందర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు మోసిన్ ఖురేషి, పార్టీ బోరబండ డివిజన్ అధ్యక్షుడు బి.అశోక్, మహేష్ గౌడ్, వివిధ బస్తీల నాయకులు ఆనంద్, ఎం.డి.ఖయ్యూమ్, ఎం.డి.ఖలీల్, చెట్టి దేవేందర్, జి. యాదయ్య, రజీ, కృష్ణవేణి, వైజయంతి మాల, శంకర్ పాల్గొన్నారు.

జీఎస్టీ సవరణతో పేదల బతుకుల్లో వెలుగులు

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నిత్యావసర వస్తువులపై జీఎస్టీని సవరిస్తూ పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ సెంట్రల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం యూసుఫ్‌గూడలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో కొత్త శకానికి నాంది పలుకుతూ ప్రతీ వర్గానికి మేలు చేకూర్చేలా నూతన పన్నుల విధానం జీఎస్టీ 2.0 అమలుకి రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం వెంకటస్వామి, ఏడెల్లి అజయ్, ప్రేమ్ కుమార్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.


ర్యాలీగా తరలి వెళ్తున్న బీజేపీ నాయకులు

ఇన్‌స్టాలో పరిచయం.. ప్రేమ, సహజీవనం

- పెళ్లి ప్రస్తావన వచ్చే సరికి ముఖం చాటేసిన వ్యాపారి

బంజారాహిల్స్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టాలో పరిచయం కొంతకాలానికి ప్రేమకు దారితీసింది. పెళ్లి చేసుకుంటానని బాసలు చేసిన వ్యాపారి సహజీవనం చేసి పెళ్లి ప్రస్తావన వచ్చే సరికి ముఖం చాటేశాడు. ఈసీఎల్‌కు చెందిన యువతికి బహదూర్‌పురాకు చెందిన వ్యాపారి మహ్మద్ తలావుద్దీన్ మసీతో పరిచయం ఏర్పడింది. తరుచూ ఫోన్‌లో మాట్లాడుకునే వారు. కొద్దికాలానికి అది కాస్త ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించిన తలావుద్దీన్ ఫిలింనగర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని యువతితో సహజీవనం మొదలు పెట్టాడు. పెళ్లి ప్రస్తావన వచ్చే సరికి అనేక కారణాలు చెబుతూ వాయిదా వేస్తూ వచ్చాడు. ఇటీవల మరో యువతితో అతడు తిరుగుతున్నట్టు తెలిసింది. యువతి నిలదీయగా ముఖం చాటేశాడు. మోసపోయినట్టు గ్రహించిన యువతి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు. బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.


తలావుద్దీన్ మసీ

బతుకమ్మ చీరలు పంపిణీ చేయండి

అడ్డగుట్ట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : బతుకమ్మ పండుగ కొద్ది రోజులే ఉందని బతుకమ్మ చీరలు ఇంకెప్పుడు ఇస్తారని తెలుగుదేశం పార్టీ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తుకారాంగేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ చీరలు ఇదిగో ఇస్తున్నాం అదిగో ఇస్తున్నాం అంటూ ప్రచారాలు చేస్తున్నారే తప్ప చీరలు మహిళలకు ఇంకా చేతికి రాలేదన్నారు. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత సీఎంపై ఉందన్నారు. వెంటనే పండుగకు రెండు రోజుల ముందుగానే మహిళలకు చీరలు పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని కోరారు.



మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా

ఉచితంగా చీరల పంపిణీ

బౌద్ధనగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : దేవీ నవరాత్రుల పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా బుధవారం చిలకలగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మేందర్, రూపేష్, చిన్న, రాము, ఆంజనేయులు, సతీష్, సంపత్, ప్రమోలు పాల్గొన్నారు.

శంకుస్థాపన సరే.. పనులు ఎప్పుడు?

- రోడ్డు వేయడానికి ఎన్ని నెలలు కావాలి?
- జూన్ 20న సీసీ రోడ్డుకు శంకుస్థాపన
- నేటికీ ప్రారంభం కాని పనులు

రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగిందంటే పనులు ప్రారంభం కావాలి. కానీ అదేంటో ఎప్పుడో బోనాల జాతరకు ముందు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. కానీ నేటికీ ఆ పనులు ప్రారంభం కాలేదు. సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని డిస్టిలరీ రోడ్డు ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో సీసీ రోడ్డును నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్రతో కలిసి మాజీమంత్రి, స్థానిక శాసన సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ జూన్ 20 పనులకు శంకుస్థాపన చేశారు. బోనాల పండుగకు ముందు ఈ పనులను ప్రారంభిస్తున్నట్లు శిలాఫలకం వేయగా బోనాలు, రాఖీ, వినాయక చవితి కూడా అయిపోయి దేవి శరన్నవరాత్రులు ప్రారంభమైనా పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. ఆ రోడ్డులో అధిక శాతం ఐరన్ షాపులు ఉండడంతో భారీ వాహనాల రాకపోకలు అధికంగానే ఉంటుంది. దీనితో రోడ్డు మరింత శిథిలమైంది. దీనికితోడు ఇటీవల కురుస్తున్న వర్షాలకు పూర్తిగా ధ్వంసమయ్యింది. ఇప్పటికైనా త్వరగా రోడ్డుని నిర్మించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



ఇస్పాత్ భవన్ వద్ద రోడ్డు దుస్థితి



రైల్వే బ్రిడ్జి వద్ద రోడ్డు

వర్షాల వల్ల ఆలస్యం



భారీ వర్షాల వల్ల పనులు ప్రారంభం కాలేదు. వర్షం సమయంలో సీసీ రోడ్డు నిర్మిస్తే అది త్వరగా పాడవుతుందనే ఉద్దేశంతో పనులు ఆపినట్లు అధికారులు చెపుతున్నారు. అక్టోబరు 2 తర్వాత ఎప్పుడైనా పనులు ప్రారంభం కావచ్చు. వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకే మా వంతు ప్రయత్నం చేస్తున్నాం. **- చీర సుచిత్ర, కార్పొరేటర్, రాంగోపాల్‌పేట్**

త్వరగా పూర్తి చేయాలి



సీసీరోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి. జూన్ 10వ తేదీన స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శిలాఫలకం వేశారు. కానీ అధికార పార్టీకి చెందిన ఓ నాయకురాలు పనులను ఆపివేయించిందని తెలిసింది. ఆ దారిలో రాకపోకలు సాగించాలంటే ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు చొరవ తీసుకుని సీసీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి.
- ముత్యాల సాయిబాబు, ఓల్డ్ బోయిగూడ నివాసి

అమ్మవు నీవే.. అఖిల జగాలకు



తుకారాంగేట్‌లోని జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపంలో పూజలు నిర్వహించిన ఆలయ చైర్మన్ లక్ష్మణ ప్రసాద్, బీజేపీ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య, వసంతలు



అడ్డగుట్టలోని ప్రిన్స్ యూత్ అసోసియేషన్ మండపంలో జరిగిన పూజలో పాల్గొన్న నిర్వాహకులు సంపత్ కుమార్, భాస్కర్, మహేందర్, శ్యాం, వంశి, నాని తదితరులు



చీదలబస్తీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో ఎస్సై మనుషారెడ్డి, సీతారాం, విద్యాసాగర్



సికింద్రాబాద్: శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు



భక్తులకు దర్శనమిచ్చిన లలితా త్రిపుర సుందరీ దేవి

తిరుమలగిరి సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బొల్లారం డౌటన్ బజార్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన హనుమాన్ దేవాలయంలోని ఉప దేవాలయం లలితా త్రిపుర సుందరీదేవి ఆలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు గాజుల అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవాలయం వ్యవస్థాపకుడు, ఎస్‌బీఐ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పరుశ నిరంజన్ వెంకట రమణి దంపతులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈఓ మహేందర్ రెడ్డి తెలిపారు.



ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



హస్మత్‌పేట్ చౌరస్తాలో ప్రతిష్ఠించిన అమ్మవారికి పూజలు చేసిన మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హన్మంతరావు, రాగీరు ఆనంద్‌బాబు, కాంగ్రెస్ నాయకుడు దండుగుల యాదగిరి



మాణికేశ్వర్‌నగర్‌లోని ఏడుగుళ్ల దేవాలయంలో అన్నపూర్ణదేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకున్న దేవాలయ ప్రధాన కార్యదర్శి బోదాస్ నర్సింహ, పంతులు శివకుమార్, కృష్ణమోహన్, భరత్ గోవింద్

ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి : పద్మారావు గౌడ్

బౌద్ధనగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రాముఖ్యం ఉందని, భక్తితో నిర్వహించే ఉత్సవాలను ప్రోత్సహించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. చిలకలగూడలోని కనక దుర్గా సమేత ఉప్పలమ్మ దేవాలయాల నిర్వాహకులు బుధవారం ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాలను పద్మారావు గౌడ్ ప్రారంభించారు.కార్పొరేటర్ సామల హేమ, నిర్వాహకులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి రూ.3 వేల కోట్లు

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవ సమాజ సంక్షేమం, పాస్టర్ల సమస్యలపై చర్చించి సలహాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా 44 మందితో కూడిన కమిటీని నియమించినట్లు క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ వైఎంసీఏ ఆడిటోరియంలో సలహా, పాస్టర్స్ వెల్ఫేర్ కమిటీ మొదటి సమావేశం ఏర్పాటు చేశారు. క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ ప్రభుత్వం మూడు వేల కోట్లతో మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి కేటాయించిందని అన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ సబిత, మాజీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

పద్మారావునగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ పేరిట సీజీఓ టవర్స్‌లోని కవాడిగూడలో సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ కేంద్రంలో బుధవారం మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్. జ్యోతి మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నివారించవచ్చునని, మహిళలు తరచూ వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. శిబిరంలో 100 మంది మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ, ఉదర వ్యాధుల పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు సూచించారు. సీజీహెచ్‌ఎస్ అదనపు డైరెక్టర్ డాక్టర్.రోహిణి ప్రతాబన్ ఔషధ మొక్కలు అందజేయగా, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అదనపు డైరెక్టర్ శృతి పాటిల్ ప్లాస్టిక్ బ్యాగుల వినియోగాన్ని తగ్గించాలని తెలియజేస్తూ జూట్ బ్యాగులు అందజేశారు.

బతుకమ్మ, దసరా వేడుకలకు ఏర్పాట్లు

బోయినపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : బతుకమ్మ, దసరా పండుగలకు భద్రత, పరిశుభ్రత, త్రాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, పార్కింగ్, ఆరోగ్య సదుపాయాల కల్పన వంటి ఏర్పాట్లపై కంటోన్మెంట్ బోర్డు అధికారులు దృష్టి సారించారు. పండుగలు ఘనంగా నిర్వహించడానికి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల భాగస్వామ్యం అధికంగా ఉండే ఈ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగేలా చూడాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులకు జంపన ప్రతాప్ కృతజ్ఞతలు తెలిపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

బోయినపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డి గార్డెన్ వద్ద బుధవారం అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు బోయినపల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నాగపూర్ నుండి హైదరాబాద్ కు అక్రమంగా గంజాయి తరలిస్తున్నారే విశ్వసనీయ సమాచారం మేరకు యాదవ్ పార్కింగ్, మల్లారెడ్డి గార్డెన్ లేన్ వద్ద డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ తనిఖీలో నల్ల ప్యాకెట్ తీసుకెళ్తున్న ఒక వ్యక్తిని అడ్డగించి తనిఖీలు నిర్వహించగా బేగంపేట రసూల్ పురం చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ సల్మాన్ గా గుర్తించామని అతని వద్ద 220 గ్రాముల గంజాయి, 2 చిల్లంలు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి,స్వాధీనం చేసుకున్న గంజాయిని నిందితుని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

బతుకమ్మ సంబురాలకు తరలిన మహిళలు

తిరుమలగిరి సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో బుధవారం బతుకమ్మ సంబురాలు జరిగాయి. మాజీమంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని యాదవ్ పిలుపు మేరకు కంటోన్మెంట్ బోర్డు వార్డు-7 మాజీ సభ్యురాలు ప్యారసాని భాగ్యశ్రీ నేతృత్వంలో మహిళలు బస్సుల్లో పెద్దఎత్తున తరలివెళ్లారు. వీరితో పాటు వార్డ్-7 బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యశ్వంత్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ రాజా రెడ్డి, బీసీ విభాగం ఉపాధ్యక్షుడు ఉమేష్, సువర్ణ, పద్మావతి, రాగిణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీఎఫ్ ఏఎస్ఐ, కానిస్టేబుల్‌కు సన్మానం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా లింగంపల్లి రైల్వే పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఎఎస్ఐ వీరస్వామి, భద్రాచలం హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అవతిని బుధవారం హైదరా బాద్ డివిజన్‌లో రైల్వే డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ నవీన్ కుమార్ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి పట్ల నిబద్ధతగా పనిచేసినవారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాంపల్లి ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పనతో పాటు ఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



పదవీ విరమణ పొందిన వీరస్వామిని సన్మానిస్తున్న నవీన్‌కుమార్

పదవి ముఖ్యం కాదు, సేవే లక్ష్యం

అడ్డగుట్ట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : పార్టీలో పదవి ముఖ్యం కాదని ప్రజా సేవే ముఖ్యమని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నాయకురాలు సంగీత సూచించారు. బుధవారం అడ్డగుట్టలో నిర్వహించిన మహిళల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాసేవలో పనిచేస్తూ సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం కలిగించడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు అందడంలేదని విమర్శించారు. కమీషన్ల పేరుతో ఇందిరమ్మ ఇళ్లను అమ్ముకుంటున్నారని వెంటనే ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించాలని కోరారు.

పెరుమాళ్ ఆలయంలో ధ్వజారోహణం

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ శివాజీనగర్‌లోని శ్రీ వేంకటేశ్వర పెరుమాళ్ ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజారోహణ, శేషవాహన సేవ పూజలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెపి సత్యమూర్తి తెలిపారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌పై దౌర్జన్యం.. పీఎస్‌లో ఫిర్యాదు

రెజిమెంటల్ బజార్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ అవాంతరాలు కలిగిస్తున్న వాహనం తొలిగించాలని అడిగిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పై దౌర్జన్యానికి దిగారు. తన విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దౌర్జన్యానికి దిగిన వారిపై చర్యలు తీసుకోవాలని మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పె క్టర్ రఘునాథ్ మార్కెట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆర్పీరోడ్ లో ఓ భవనంలో మాల్ రెన్నోవేషన్ పనులు నడుస్తున్నాయి. బుధవారం సాయంత్రం సామాగ్రిని తీసుకుని వచ్చిన ఓ ఆటో రోడ్డుపైన నిలిపి ఉంచడంతో ట్రాఫిక్‌కు అవాంతరాలు కలుగుతుండగా వాహనం తొలిగించాలని ఇన్‌స్పెక్టర్ ఆదేశించగా పని చేస్తున్న వారు వాగ్వివాదానికి దిగారు. ఇన్‌స్పెక్టర్ ను దూషించడంతో పాటు తోసి వేశారు. దీంతో తన విధులకు అడ్డుకోవడంతో పాటు తనను తోసివేసి దౌర్జన్యానికి దిగడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఇన్‌స్పెక్టర్ సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఇద్దరు కార్మికులను అదుపులోకి తీసుకున్నారు. మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. రఘునాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

నేడు పెన్షనర్స్ డే వేడుకలు

చిలకలగూడ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓల్డర్ పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు గావించినట్లు, గురువారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తార్నాక మర్రి కృష్ణ హల్‌లో వివిధ కార్యక్రమల్లో పాల్గొనడానికి ఆసక్తి గలవారు 1800-180-1253 నంబర్‌లో సంప్రదించవచ్చునని హెల్పేజ్ ఇండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

అడ్డగుట్ట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల భారీ వర్షాల కారణంగా అడ్డగుట్ట డివిజన్ ఆజాద్‌చంద్రశేఖర్ నగర్ నెలకొన్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని బీఎస్పీ సికింద్రాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు జోగు ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి గుండెల్లి కిరణ్‌లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా బస్తీలోకి వరదనీరు చేరి రామాలయం వెనుక ఉన్న సెప్టిక్ ట్యాంక్ కూలిపోయిందని, బస్తీలో అభివృద్ధి కుంటిపడిందన్నారు. ఒక వైపు బస్తీ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి , మున్సిపల్ అధికారులు స్పందించలేదని విమర్శించారు. ఈ సమస్యలు పరిష్కరించకుంటే ఆయా ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు.



బస్తీలో నెలకొన్న సమస్యలను చూపుతున్న బీఎస్పీ నాయకులు

రద్దీ సమయంలో అప్రమత్తంగా ఉండాలి : ఆర్పీఎఫ్ ఎస్సై


సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : రైల్వే స్టేషన్‌లో రద్దీ సమయాల్లో జాగ్రత్తగా ఉండాలని సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఎస్సై వెంకటరెడ్డి ప్రయాణికులకు మైకు ద్వారా సూచనలు ఇచ్చారు. బుధవారం ఆర్పీఎఫ్ రెయిసింగ్ డే సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీ సమయంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రైల్వే స్టేషన్ ఆవరనలో మొక్కల్ని నాటారు. ప్రయాణికుల జాగ్రత్తలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్పీఎఫ్ ఎస్సై సుబ్బారావులతో పాటు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

సంప్రదాయాల పరిరక్షణలో భాగస్వాములు కావాలి : జంపన

బోయినపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : శరన్నవరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకుని బాపూజీనగర్‌లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయం వద్ద దాతలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరై ప్రారంభించారు. అన్నపూర్ణా దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి కృపకు పాత్రులై పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని తెలిపారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుట్టి నరసింహ, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, శ్రీకాంత్, రామారావు, నరేందర్, ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జంపన ప్రతాప్



IN THE COURT OF THE HON'BLE XIV
ADDL. CHIEF JUDGE,
CITY CIVIL COURT, AT HYDERABAD
I.A. No. 1354 OF 2023
IN
O.S. No. 292 OF 2016
Between:
Sri Ranga Rao ...Petitioner / Plaintiff
AND
Sri. P.Lakshman & another ...Respondents / Defendants
To,
1. Sri. P. Lakshman S/o. P.Bal Naraiah, Aged about 48 years, Occ: Business, R/o. 6-6-440, Gandhi Nagar, Secunderabad, TS.
2. Smt. G. Pramila, W/o. Sri. G. Laxmi Narayana, Aged about 38 years, Occ: House Hold, R/o. 6-6-440, Gandhi Nagar, Secunderabad, TS.
...Respondents No.1 & 3/ Defendant No.1 & 3
PLEASE TAKE NOTICE that the above named Petitioner/Plaintiff has filed the above petition vide I.A. No.1354 of 2023 in O.S. No.292/2016 against the Respondents/ Defendants to set aside the dismissal order dated: 25-09-2023 and the case stands posted to 26-09-2025 at 10:30 a.m. for your appearance either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.
//By order of the Hon'ble Court//
INDRAPAL SINGH, Advocate
Office at 14-8-472/2, Sithala Mata Temple, Puranapool, Hyderabad, T.G.
Cell No. 93913 04526

అన్నదానం



పహాడి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ ప్రసాద్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ నక్కా మధు ఆధ్వర్యంలో బుధవారం తుకారాంగేట్ చౌరస్తాలో రెండువేల మందికి అన్నదానం అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలతో పాటు అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీరాములు, వెంకటేష్‌గౌడ్, విజయ్, శివకుమార్, రమేష్ బాబులు పాల్గొన్నారు.
- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



సీతాఫల్‌మండి మేడిబావి ముత్యాలమ్మ పోచమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ పరికి బండ కళా ప్రకాశ్, కాచం రాములు పాల్గొన్నారు.
- బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి

బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేసిన ఘనత కేసీఆర్‌దే : జక్కుల

బోయినపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించి, విశ్వవ్యాప్తం చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దే అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నెక్లెస్ రోడ్‌లో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ వేడుకలలో పాల్గొనడానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు ఆరవ వార్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్‌ల ఆధ్వర్యంలో బోయినపల్లి నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో బయలుదేరివెళ్లారు. ఈ కార్యక్రమంలో కోసం మహిళలకు ప్రత్యేక బస్సులతో పాటు, అన్ని ఏర్పాట్లు చేసినట్లు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబికా, రాధా పద్మ, లక్ష్మి, సరోజ తదితరులు పాల్గొన్నారు.